మండలంలో మళ్లీ ఐపిఎల్ బెట్టింగ్...పట్టుకున్న పోలీసులు

మొయినాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త : మండలంలో ఐపిల్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఇద్దరిని మొయినాబాద్ పోలీసులు పట్టుకున్నారు, గత రెండు వారాలక్రితం పెద్ద ఎత్తున మండలంలో నిర్వహిస్తున్న క్రికెట్ ఐపిఎల్ బెట్టింగ్ పై దాడిచేసి పట్టుకున్నారు, మళ్లి మండలంలోని హిమాయత్‌నగర్ గ్రామ శివారులో శుక్రవారం రాత్రి 9:45 నిమిషాలకు ఇప్పుడు జరుగుతున్న ఐపిఎల్ కు సంబంధించిన క్రికెట్ బెట్టింగ్ నడుస్తుందని. పోలీసులకు నమ్మదగ్గిన సమాచారం మేరకు మొయినాబాద్ పోలీసులు రైడ్‌చేశారు, అక్కడ పెండ్యాల సాయికుమార్ రెడ్డి, తండ్రి నర్సింహ నివాసం హిమాయత్‌నగర్ గ్రామానికి చెందిన వ్యక్తి, ఇతనితొ పాటు నందకిషోర్ పంకజ్, ఆన్‌లైన్‌లో బుకీల ద్వారా బెట్టింగ్ నిర్వహిస్తున్నారు, పంకజ్ పారిపోగ, విరిద్దరితోపాటు తూర్పు వెంకట్ రెడ్డి, పల్లపు రమేష్, యాలాల శరత్ రెడ్డి, వీరందరు కలిసి ఆన్‌లైన్‌లో బెట్టింగ్ అడుతున్నారు, వెంటన్ పోలీసులు వారిని పట్టుకుంటుండగా అక్కడి నుండి అందరు పారిపోయారు, అక్కడ ఉన్న పెండ్యాల సాయికుమార్ రెడ్డి నుండి 2లక్షల 71వేల రూపాయల నగదును, రెండు సెల్‌ఫోన్‌లను సీజ్‌చేశారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

రాజకీయ గందరగోళం

-బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరుపై బాంబు పేల్చిన కెసిఆర్
-జిల్లాలో గల్లంతు కానున్న సిట్టింగ్‌లు ఎవరు?
-సర్వేలు ఎవరికి అనుకూలం..

ప్రభాతవార్త ,వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
జిల్లాలో రాజకీయ పరిస్థితి గందరగోళంగా తయారైంది. అక్టోబరులో ఎన్నికలు వస్తాయని సీఎం కేసీఆర్ సూచన ప్రాయంగా వెల్లడించారు. దాంతో అధికార బీఆర్ఎస్‌లో టిక్కెట్ల అంశంపై చర్చోపచర్చలు మొదలైనాయి. కొంతమంది సిట్టింగ్ ఎమ్మెల్యేల తీరుపై సీఎం బహిరంగాంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాలో నలుగురు సిట్టింగులకు టిక్కెట్ల కేటాయింపు ప్రశ్నార్థకంగా మారిందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. అందులో వికారాబాద్ జిల్లాలో ఇద్దరు సిట్టింగుల టిక్కెట్లపై సందేహాలు వ్యక్తమవుతున్నాయని అనుకుంటున్నారు. వికారాబాద్, పరిగి, కొడంగల్, తాండూరు సెగ్మెంట్లలో సిట్టింగుల పనితీరుపై సీఎంకు నివేదికలు అందినట్లు సమాచారం. ప్రస్తుతం జిల్లాలో ఎమ్మెల్యేలు వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి వెళుతున్నారు. పల్లె పల్లెకు ,గల్లీ గల్లీకి పైలెట్ పేరిట తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రజల సమస్యలు వింటూ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారు. యువకులను పార్టీలో చేర్పించుకుంటున్నారు. కోడంగల్‌లో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి గ్రామాలలో తిరుగుతున్నారు. పరిగిలో ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పల్లె నిద్ర కార్యక్రమం చేపడుతున్నారు. అయితే ఆయన కార్యక్రమానికి పలు మార్లు బ్రేకులు పడ్డాయి. వికారాబాద్‌లో ఎమ్మెల్యే ఆనంద్ కూడా ప్రజల్లోకి వెళుతున్నారు. ఎమ్మెల్యేల పరిస్థితి ఇలా ఉండగా ప్రతి నియోజకవర్గంలో ఇంటిపోరు ఎక్కువైంది. అసమ్మతి నేతల సంఖ్య పెరిగిపోతోంది. టిక్కెటు ఆశించే వారు కూడా బహిరంగంగానేతమకు టిక్కెట్ దక్కుతుందనే ధీమాగా ఉన్నారు. కొడంగల్‌లో నరేందర్ రెడ్డికి వ్యతిరేకంగా మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి ఆయన కుటుంబీకులు తమ టిక్కెట్ కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. సిట్టింగ్‌కు వ్యతిరేకంగా కార్యకలాపాలు చేపడుతున్నారు. వారికి నియోజకవర్గంలో మంచి ఓటు బ్యాంకు ఉండడంవల్ల నరేందర్‌రెడ్డి వర్గీయులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఎన్నికల సమయంలో టిక్కెట్ రాని పక్షంలో గురునాథ్‌రెడ్డి రెబల్‌గా పోటీ చేస్తారా లేక కాంగ్రేస్‌లో చేరుతారా అనే ప్రచారం జరుగుతోంది. తాండూరులో సిట్టింగ్ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి కార్యక్రమాల్లో బిజీగా ఉన్నా మాజీ మంత్రి మహేందర్‌రెడ్డి



వేసే అడుగుపైనే దృష్టి సారిస్తున్నారు. తనకే టిక్కెట్ వస్తోందని పదే పదే మహేందర్‌రెడ్డి ప్రకటన చేస్తూ ఎమ్మెల్యేను ఇరకాటంలో వేస్తున్నారు. అయితే ఆయన మాత్రం కాంగ్రేస్‌లోకి వెళ్లి పోతారని ఎమ్మెల్యే వర్గీయులు ప్రచారం చేస్తున్నారు. పరిగిలో ఎమ్మెల్యే మహేష్‌కు ధీటుగా డిసిసి బి చైర్మన్ బి.మనోహరరెడ్డి ప్రజల్లోకి వెళుతున్నారు. గత కొంత కాలంగా సహకార సంఘాలను ముమ్మరంగా పర్యవేక్షిస్తూ రైతుల రుణాలపై సమీక్షిస్తున్నారు. ఎక్కడా లేని వాధంగా పరిగి నియోజ కవర్గంలో అధిక రుణాలను ఇప్పించగలిగారు. జిల్లాలోని ఏ నియోజకవర్గంలో లేని విధంగా మనోహర్‌రెడ్డి పేదలకు ఆర్థిక సహాయం అందజేస్తూ ముందుకు సాగుతున్నారు. వికారాబాద్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే ఆనంద్‌కు వ్యతిరేకంగా సొంత పార్టీలో కుంపటి రగులుతోంది. ఎస్సీ నియోజకవర్గమైన వికారాబాద్‌లో టిక్కెట్టు కోసం వి.నందు, బైండ్ల విజయకుమార్ కూడా రేసులో ఉన్నారు. సొంత ఎజెండాతో పాటు పార్టీ కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి వెలుతున్నారు. ఇప్పటికే ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పలువురు ఎంపిపిలు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌లు పావులు కదుపుతున్నారు. ఇది ప్రస్తుతం ఆయా నియోజకవర్గాల్లో జరుతుతున్న నిత్యతంతు. అయితే తెర వెనుక మాత్రం భారీగా రాజకీయ ఎత్తుగడలు జరుగుతున్నాయి. ఇన్నాళ్లు జిల్లాను శాసించిన మహేందర్‌రెడ్డి రాబోయే ఎన్నికల్లో తన మార్క్ రాజకీయాలు చూపెడుతారని అంటున్నారు. ఈ జిల్లాలో కోడంగల్, వికారాబాద్ మినహాహించి పరిగి, తాండూరు నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టారు. ఇప్పటికే ఆయనకు కాంగ్రేస్, బిజెపిల నుంచి ఆహ్వానం వచ్చిందని సమాచారం. ఉమ్మడి జిల్లాలో ఏడు సీట్ల వరకూ మహేందర్‌రెడ్డి సూచించిన అభ్యర్థులకే టిక్కెట్లు ఇచ్చేందుకే ఈ రెండు పార్టీ ముఖ్య నాయకులు సంసిద్ధత వ్యక్తం చేసినట్లు చెబుతున్నారు. ఆయన మాత్రం బిఆర్ఎస్‌లోనే ఉంటానంటూ బాహాటంగా ప్రకటిస్తున్నా ఈ రెండు పార్టీలతో టచ్‌లో ఉన్నారని సమాచారం. బిఆర్ఎస్ అధిష్టానం కూడా జిల్లాలో సీట్లను కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు దిద్దుబాటు చర్యలు చేపడుతోంది. ఇప్పటికే ఆయా నియోజకవర్గాలపై సమగ్ర నివేధికలు తెప్పించుకున్న అధిష్టానం టిక్కెట్ల కెటాయింపులో ఆచితూచి వ్యవహరిస్తున్నట్లు సమాచారం.

నలుగురి ఎమ్మెల్యేల్లో ఇద్దరి పనితీరుపై వ్యతిరేక నివేధికలు వచ్చినట్లు విశ్వనీయ ర్గాల సమాచారం. ఈ విషయం సదరు ఎమ్మెల్యేలకు కూడా తెలిసిందని అను కుంటున్నారు. దాంతో గుబులు పట్టుకున్న ఎమ్మెల్యేలు సిఎం కెసిఆర్, కెటిఆర్‌లను కలిసే ప్రయత్నాలు చేస్తున్నారు.

పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు కాంగ్రెస్ మద్దతు

-శిబిరంలో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లురవి

ఆమనగల్లులో జరుగుతున్న సమ్మెలో ప్రసంగిస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లురవి

ఆమనగల్లు, ఏప్రిల్29, ప్రభాతవార్త: ఆమనగల్లు పట్టణంలో పంచాయతీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు కాంగ్రెస్ మద్దతు తెలిపింది. శనివారం టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లురవి స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సమ్మె శిబిరాన్ని సందర్శించి తమ మద్దతు ప్రకటించారు. ఈసంధర్భంగా శిబిరంలో మల్లురవి మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల సమ్మెను ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. 4ఏళ్ళ ప్రొబేషనరి పీరియడ్‌ను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం వెంటనే వారిని రెగ్యులరైజ్ చేయాలని మలురవి డిమాండ్ చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం లబ్దిపొందుతుంది తప్ప ఏవర్గానికి చెందిన ప్రజలు బాగుపడడంలేదన్నారు. ఉద్యమాల బాటపడితే అక్రమ కేసులు బనాయించడం ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్దపీఠ వేసిందని, వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శుల పక్షాన కాంగ్రెస్ నిలబడుతుందని, వారికి న్యాయం జరిగే వరకు పార్టీ పోరాడుతుందని మల్లురవి తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, యాట నర్సింహ్మ, బిచ్యనాయక్, కృష్ణా నాయక్, రాజశేఖర్, కొప్పు రాఘవేందర్, డి. మహేశ్, ఖాదర్, కరీం తదితరులు ఉన్నారు.

1 నుండి ధాన్య సేకరణ కేంద్రాలు ప్రారంభించాలి

-జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
మే 1 నుండి వరి ధాన్య సేకరణ కేంద్రాలను ప్రారంభించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో వరి ధాన్యం సేకరణపై పౌర సరఫరాలు, వ్యవసాయ, డిసిఎంఎస్, పిఎసిఎస్, ఎఎంసి, ఐకెపి, రైస్ మిల్లర్లు, ధాన్యం రవాణా కాంట్రాక్టర్లతో అదనపు కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ...వరి ధాన్య సేకరణకు కేంద్రాలకు నాణమైన ధాన్యాన్ని తీసుకోని వచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో 126 ధాన్యం సేకరణ కేంద్రాలలో చేపట్టాలని అందుకు అనుగుణంగా ఇప్పటికి 40 లక్షల సంచులు అందుబాటులో ఉన్నాయని అవసరాల మేరకు సంచులను అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వరి ధాన్యం సేకరణ కేంద్రాల వద్ద వేసవి కాలన్ని దృష్టిలో పెట్టుకొని అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులకు సూచించారు. తాగునీటికై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ధాన్యం సేకరణ కేంద్రాలలో టార్పలిన్ ,తూనిక, తేమ యంత్రాలతో పాటు గన్నీ బ్యాగులను అందుబాటులో ఉంచాలని ఆయన తెలిపారు. జిల్లాలో రైతుల నుండి ధాన్యాన్ని సేకరించేందుకు నాలుగు రైస్ మిల్లులే ఉన్నందున, ధన్యాన్ని నిల్వ ఉంచేందుకు ఏఎంసి గోదాములను పరిశీలించి నివేదికలు సమర్పించాలని ఆయన సూచించారు. అవసరాలను బట్టి ముందస్తుగానే గోదాములను గుర్తించేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ మురళీధర్ రావు, జిల్లా ఫౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, జిల్లా మేనేజర్ విమల, వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపణి, డిఎల్ఎంఓ అశోక్ రావు, ఎల్డిఎం రాంబాబు, ఎఫ్సిఐ మేనేజర్ శేఖర్, జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు బాలేష్ గుప్తా, పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత

-ప్రతి వార్డులో బస్తీ దవాఖానా ఏర్పాటు
-నగరంలో నాలుగు ఆసుపత్రులు ఏర్పాటు
-బస్తీ దవఖాన ఏర్పాటులో మంత్రి మల్లారెడ్డి

దమ్మాయిగూడ 18వ వార్డులో బస్తీ దవఖానను ప్రారంభిస్తున్న మంత్రి మల్లారెడ్డి

కీసర, ఏప్రిల్29, ప్రభాతవార్తః
ప్రజారోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శనివారం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులో రాంకీ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బస్తీ దవఖానను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మున్సిపల్‌లోని ప్రజలకు డాక్టర్లు ఆరోగ్యంపై పేదలకు సరైన అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలు రోగాల బారిన పడకుండా చూడాలన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని బస్తీ దవఖానలకు 10 వేల కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం మరింత చేరువలో చేయాలనే దృఢ సంకల్పంతో బస్తీ దవఖానలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున మున్సిపాలిటీలలోని ప్రతి వార్డులలో, డివిజన్లలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీని ద్వారా ప్రజలు తమ ఇంటికి చేరువలో ఉండే బస్తీ దవఖానలో వైద్యం చేయించుకునేలా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నగరంలో పేద ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండే విదంగా నాలుగు పెద్ద ఆసుపత్రులను కట్టడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విదంగా రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం 7300 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. రాబోయే 2024లో దేశ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ శ్రీనివాస్, మున్సిపాలిటీ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్, వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, కమీషనర్ స్వామి, కౌన్సిలర్లు నాగాయపల్లి సుజాత శ్రీనివాస్, మంగళపురి వెంకటేష్, కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్, కొత్త హేమలత శ్రీనివాస్‌గౌడ్, మాదిరెడ్డి పావనిరెడ్డి, సంపనబోలు స్వప్న హరిగౌడ్, గురువెల్లి వెంకటరమణ, పాండాల అనురాధ యాదగిరిగౌడ్, ,వసుపతి రమేష్‌గౌడ్, మోర మౌనిక, రామారం శ్రీహరిగౌడ్, కో ఆప్షన్ సభ్యులు వహిదా బేగం ఖజామియా, పట్టణ అధ్యక్షులు కౌకుట్ల తిరుపతిరెడ్డి, మండల వైద్యాధికారి సరిత, డాక్టర్ కృతిక తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈదమ్మ బోనాలు

జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 29, (ప్రభాతవార్త):
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పద్మారం గ్రామంలో శనివారం ఈదమ్మ తల్లి దేవాలయం వద్ద జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం వద్దకు భక్తులు చేరుకుని అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నారు. సాయంత్రం మహిళలు బోనాలతో అమ్మవారి దేవాలయం చుట్టు ప్రదక్షణలు చేశారు. అనంతరం శఖతోత్సవ కార్యక్రమం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామం మొత్తం సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామ పెద్దలు అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి దేవాలయం చుట్టు ప్రదక్షలు చేస్తున్న మహిళలు

కులవృత్తుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట : మంత్రి సబితారెడ్డి

కందుకూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:
కులవృత్తులకు ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర అన్ని విదాలుగా అండగా ఉంటుందని ఉపాది అవకాశాలను పెంచుతుందని రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు పి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం కందుకూరు మండల కేంద్రంలో జరిగిన కుమ్మరుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అథిదిగా హాజరై మాట్లాడారు. అనేక రకాలైన కులవృత్తులవారు అయా రంగాలలో తమతమ వృత్తులను అదారంగా చేసుకుని జీవనం సాగించేవారన్నారు. అనాదిగా వస్తున్న ఈ సాంప్రదాయం గతంలో సమైఖ్య పాలకుల ఏలుబడిలో నిరాదరణకు గురైనారని దానివలన అయా కులాలవారు ఉపాది అవకాశాలను కోల్పోవలసి వచ్చిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్య మంత్రి కేసిఆర్ నాయకత్వం లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తుల వారి అభివృద్ధికి పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. వృత్తి కళాకారులకు ప్రోత్సహిస్తు రాయితీలను ప్రకటించడం ఉపాది అవకాశాలను పెంచడం జరుగుతుందన్నారు. కుమ్మరుల కల వెలకట్టలేనిదని మట్టిలోమానిఖ్యంలా కుమ్మరుల కల వుంటుందన్నారు. పూర్వకాలంలో అహారపదార్థాలను కుమ్మరులు తయారు చేసిన మట్టి కుండలు అటికలు ముంతలను ఉపయోగించే వారని వివిద లోహలతో తయారైన నూతన అవిష్కరనలు వచ్చినా కుమ్మరులు తయారుచేసే మట్టి పాత్రల ముందు దిగదుడుపే నన్నారు. మట్టిపాత్రలు నేడు అరోగ్యకరమైనవని మళ్లి ప్రజలు అటువైపు చూస్తున్నారని అది కుమ్మరులకు గర్వకారణమన్నారు. ఈ కలలలో నూతన అవిష్కరణలు రావాలని ప్రజలు అవుసరమైన వాటిని అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమం కుమ్మరకులస్తులను ఏకతాటిపైకి తేవడం ఒక కుటుంబంగా నిలవడం అనందకరమని ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వారికి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిదులతో పాటు జెడ్పిటిసి జంగారెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ చంద్రశేఖర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

తారిని తిప్పి కుండతయారిని చేస్తున్న మంత్రి సబితారెడ్డి

ప్రాథమిక ఆరోగ్యకేంద్రం తరలింపుపై త్వరలో నిర్ణయం

-మంత్రి మల్లారెడ్డి దృష్టికి తీసుకవెళ్లాక నిర్ణయం
-శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు
-సజావుగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం
-శామీర్‌పేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఇక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్‌సి)గా మారిన వైనం

శామీర్‌పేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త
శామీర్‌పేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్‌సి)గా మారినందున మరో చోటనైనా, మరో గ్రామంలోనైనా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగ నూతనంగ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉన్నందున ఈ విషయంపై మంత్రి మల్లారెడ్డి దృష్టికి తీసుకవెళ్తానని శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు పేర్కొన్నారు. శామీర్‌పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్‌సి)గా మారినందున గ్రామీణ ప్రాంతంలో పిహెచ్‌సి మరో చోట ప్రజలకు అందుబాటులో ఉండే విధంగ స్థలం కేటాయిస్తే పిహెచ్‌సి ఏర్పాటు చేస్తారని శామీర్‌పేట ఆరోగ్యకేంద్రం ఇన్‌చార్జి డాక్టర్ శ్రీకాంత్ సర్వసభ్య సమావేశంలో పేర్కొనటం జరిగింది. దీనికి ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు స్పందిస్తూ పిహెచ్‌సి ఎక్కడ ఏర్పాటు చేయాల్సిన విషయం మంత్రి మల్లారెడ్డి దృష్టికి తీసుకవెళ్లాల్సి ఉందని అన్నారు. శనివారం శామీర్‌పేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగ ఆరోగ్యశాఖకు సంబంధించి అంశంగ రావటం, పిహెచ్‌సి ఏర్పాటు విషయం చర్చకు రావటంతో అలియాబాద్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఏర్పాటుకు స్థలం ఉందని, గ్రామ, ఇతర గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఏర్పాటు చేయటానికి సర్వసభ్య సమావేశంలో తీర్మాణం చేయాలని అలియాబాద్ గ్రామ ఎంపిటిసి-2 సభ్యుడు కోడూరి అశోక్, గ్రామ సర్పంచు గుర్క కుమార్‌యాదవ్‌లు కోరారు. దీంతో ఎంపిపి స్పందించి మంత్రితో మాట్లాడిన తరువాత నిర్ణయం తీసుకుందామని అన్నారు. ఇక శామీర్‌పేటలో ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా మంజూరు పొంది అప్‌గ్రేడ్ అయినందున మెరుగైన ఆరోగ్యసేవలతో పాటు పోస్టుమార్టం వంటివి కూడ కొనసాగనున్నట్లు, ఇకరానున్న రోజుల్లో 30పడకల ఆసుపత్రిగా సివిల్ ఆసుపత్రిగా మారనుందని ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు పేర్కొన్నారు. తుర్కపల్లిలో ఆరోగ్య ఉపకేంద్రం భవన నిర్మాణం సమస్యను కూడ పరిష్కరించాలని వైస్‌ఎంపిపి సుజాత కోరారు. మిషన్ వాత్సల్య పథకం కింద ధరఖాస్తులు ఎవరికి ఇవ్వాలని, ఆదాయం ఎంత ఉండాలనేది స్పష్టంగ తెలియజేయాలని ఎంపిటిసిలు కె.అశోక్, డి.సాయిబాబులు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మను కోరగా గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడి కేంద్రంలో ఇవ్వవచ్చని, ఆదాయం దృవపత్రం నిబంధనల ప్రకారం ఉండాలని కోరారు. శామీర్‌పేటలో ప్రభుత్వ భూమి సర్వే చేయగ ప్రభుత్వ భూమి తేలిందని బోర్డు ఏర్పాటు చేసిన విధంగ దానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారులను ఎంపిటిసి డి.సాయిబాబు కోరారు. మజీద్‌పూర్‌లో పశువైద్యం సమస్య ఉందని నట్టల నివారణకు, దానా పంపిణీ విషయాలపై సమస్యలను పరిష్కరించాలని పశువైద్య డాక్టర్ బిక్యానాయక్‌ను కోరగ తగు పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. యాదారంలో బోర్ ఏర్పాటు విషయం పెండింగ్‌లో ఉందని మిషన్‌భగీరథ అధికారులు పరిష్కరించాలని సర్పంచు సుజాత కోరారు. తుర్కపల్లిలో నీటి సమస్య ఉందని అధికారులు సందర్శించి పరిష్కరించాలని వైస్‌ఎంపిపి సుజాత పేర్కొన్నారు. ఘట్‌కేసర్ నుంచి కీసర, శామీర్‌పేట మీదుగా హకీంపేట్ వరకు ఆర్టీసి బస్‌ను ఏర్పాటు చేయాలని ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు కోరారు. బురుగుచెట్లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటిని తొలగించటానికి అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సర్పంచు మోహన్‌రెడ్డి కోరారు. ఉపాధి హామీ పథకం కింద ఇజిఎస్ కింద కూలీలకు జాబ్‌కార్డులు ఇవ్వాలని, పనిచేసిన వారికి డబ్బులు చెల్లించటం లేదని, అవతవకలు జరుగుతున్నట్లు కూలీలకు న్యాయం చేయాలని వైస్‌ఎంపిపి సుజాత ఇజిఎస్ అధికారి సూర్యను కోరారు. పనిచేసిన కూలీలకు నేరుగ డబ్బులు వస్తున్నాయని, కాంట్రాక్టర్లతో సంబంధం లేదని ఎంపిడిఓ జి.వాణి స్పష్టం చేశారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశంకు గైర్హాజరు అయిన వివిధ శాఖల అధికారులపై జిల్లా కలెక్టర్‌కు రిపోర్టు (ఫిర్యాదు) చేయటానికి రికార్డు చేయాలని ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు సూపరిండెంట్ సంపత్‌కు సూచించారు. పలు అంశాలపై సమస్యలపై సర్వసభ్య సమావేశంలో చర్చించారు. ఈ సర్వసభ్య సమావేశంకు 10మంది సర్పంచులలో కేవలం ముగ్గురు జి.కుమార్ యాదవ్, ఎస్.మోహన్‌రెడ్డి, సుజాత మాత్రమే హాజరయ్యారు. పలువురు సర్పంచులు సర్వసభ్య సమావేశంకు హాజరు కాని విషయం చర్చనీయాంశంగ మారింది. ఎంపిటిసిలలో ఒక్కరు మాత్రమే పాల్గొనలేదు. ఈ సర్వసభ్య సమావేశంలో ఎంపిడిఓ జి.వాణి, వైస్‌ఎంపిపి సుజాత, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి ముజీబ్, ఎంపిటిసిలు ఎస్.అశోక్‌రెడ్డి, డి.సాయిబాబు, కె.అశోక్, ఎ.ఇందిర, మౌనిక, ఎస్.ఇందిర, పలువురు మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, గ్రామ కార్యదర్శిలు, పలువురు తదితరులు పాల్గొన్నారు.

శామీర్‌పేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, పాల్గొన్న ఎంపిడిఓ జి.వాణి, వైస్‌ఎంపిపి సుజాత, ప్రజాప్రతినిధులు, అధికారులు

మున్సిపల్‌లో పలు అభివృద్ధికి నిధుల కేటాయింపు

ఘట్‌కేసర్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:
మున్సిపల్‌లో పలు అభివృద్ధి పనుల కోసం రూ.1.40 కోట్లు కేటాయించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్‌పర్సన్ పావనియాదవ్ అధ్యక్షతన జరిగింది. పట్టణంలో నెలకొన్న సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై పాలకవర్గం చర్చించి అవసరమైన తీర్మాణాలను ఆమోదించారు. వివిధ అభివృద్ధి పనుల కోసం కౌన్సిల్‌లో రూ.1.40 కోట్లు కేటాయించాలని తీర్మాణాన్ని ఆమోదించారు. మంచినీటి పైపులైన్, మోటార్, మరమ్మత్తులు కోసం రూ.57 లక్షలు, నాలా సంరక్షణకు రూ.12 లక్షలు, హరితహారంకు రూ.15 లక్షలు, డ్రైనేజీ పనులకు రూ.26 లక్షలు, సీసీ రోడ్డుకు రూ.10 లక్షలు, బీటి రోడ్డుకు రూ.12 లక్షలు, చె

వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తా

నాగారం కాలనీలలో వర్షాలు పడ్డ ప్రాంతాలను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

కీసర,ఏప్రిల్29,ప్రభాతవార్తః
ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తానని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.శనివారం ఉదయం కురిసిన భారీ వర్షానికి కాలనీలో జలమయం కావడంతో చైర్మన్ రాంపల్లి చౌరస్తా వద్ద నీరు ఎలా వస్తుందో గమనించారు.లోతట్టు కాలనీలకు నీళ్లు రాకుండా సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు.లోతట్టు కాలనీ ప్రజలు వర్షాలు పడుతుండటంతో జాగ్రత్తగా ఉండాలని కోరారు.లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా మున్సిపల్ సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పేద ప్రజలను ఆదుకోవడమే లక్ష్యం

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్ మోర విమల నాగరాజు

కీసర,ఏప్రిల్29,ప్రభాతవార్తః
పేద ప్రజలను ఆదుకోవడమే మల్లారెడ్డి ట్రస్టు లక్ష్యమని సర్పంచ్ మోర విమల నాగరాజు అన్నారు.శనివారం అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గుర్రాల నర్సయ్య,గుర్రాల బాలమణి, బండ మీది బాలయ్యలు ఇటీవల అకాల మరణం చెందారు.విషయం తెలుసుకున్న మల్లారెడ్డి ట్రస్టు తన సొంత ఖర్చులతో ఒక్కొక్కరికి 5 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం సర్పంచ్ వారి కుటుంబాలకు అందించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సింగారం నారాయణ,వార్డు సభ్యులు జెల్ల బాలమణి,గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రాల జంగిర్, యూత్ అధ్యక్షులు ప్రశాంత్,నాయకులు చిట్టిబాబు, లాలయ్య,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాంపల్లిదాయర గ్రామంలో....
పేద ప్రజలకు అండగా నేనున్నా అంటూ మల్లారెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేయడం చాలా గొప్ప విషయమని సర్పంచ్ గరుగుల ఆండాలు మల్లేష్ అన్నారు.శనివారం రాంపల్లి దాయర గ్రామాంలోని జెన్నారం కాలనీకి చెందిన కందకట్ల రేణుక,గోగులోతు లింగమ్మలు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు.విషయం తెలుసుకున్న మాల్లారెడ్డి ట్రస్టు వారి ఆదేశానుసారం డాక్టర్ భద్రారెడ్డి చనిపోయిన కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం సర్పంచ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మామిడి బాలకిష్ణ,మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోచారం మున్సిపల్ 4 వ వార్డులో అభివృద్ధి శూన్యం

-లక్ష్మీనర్సింహ కాలనీవాసులు

బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు సురేశ్‌నాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న స్థానికులు

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:
పోచారం మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో ఎలాంటి అభివృద్ధి పనులు జరుగడం లేదని స్థానిక లక్ష్మీనర్సింహ కాలనీవాసులు బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు సురేశ్ నాయక్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. లక్ష్మీనర్సింహ కాలనీ 4 వ వార్డులో గత 20 సంవత్సరాలుగా నివాసం ఉంటూ ఇంటి పన్ను చెల్లిస్తున్న కనీస వసతులు కల్పించడం లేదని కాలనీవాసులు పేర్కొన్నారు. స్థానిక కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రెడ్యానాయక్‌కు పలుమార్లు విజ్ఞప్తి చేసిన తమ సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు. మా కాలనీలో ప్రధానంగా రోడ్డు సమస్య ఉందని తెలిపారు. రోడ్డు గుంతలమయంగా మారడంతో ప్రయాణీకులు ప్రమాదాల బారిన పడుతున్నారని ఈ విషయమై మున్సిపల్ అధికారులతో మాట్లాడి రోడ్డు ఏర్పాటు అయ్యేలా చర్యలు చేపట్టాలని మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు సురేశ్ నాయక్‌తో పాటు తౌర్యనాయక్‌లకు కాలనీవాసులు వినతి పత్రం అందజేశారు. బీజేపీ నేతకు వినతి పత్రం అందజేసిన వారిలో కాలనీవాసులు బి. నిర్మల, చందర్, లలిత, బి. హరిసింగ్ తదితరులున్నారు.

లాల్‌గడిమలక్‌పేట్ గ్రామ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా నేమూరి అర్జున్‌గౌడ్ నియామకం

శామీర్‌పేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త
లాల్‌గడిమలక్‌పేట్ గ్రామ కాంగ్రెస్ నూతన అధ్యక్షులుగా నేమూరి అర్జున్‌గౌడ్ నియమితులయ్యారు. ఆయనకు శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. శనివారం శామీర్‌పేట మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని ఎన్నిక సందర్భంగ మండల పార్టీ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, పలువురు నాయకులు గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకుల అభిప్రాయాలు తీసుకుని ఆయనను గ్రామ కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమించారు. లాల్‌గడిమలక్‌పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీకి పూర్తి స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని మండల అధ్యక్షులు శంకర్‌గౌడ్ గ్రామ నూతన అధ్యక్షులు అర్జున్‌గౌడ్‌కు సూచించారు. ఈ సందర్భంగ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్ మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షులు ఎ.రేవంత్‌రెడ్డి సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయటానికి పార్టీ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ వైపున చూస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్స్ తుంకి బిక్షపతి, ఎం.ధర్మారెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షులు ఎ.భాస్కర్‌గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్‌రెడ్డి, మాజీ సర్పంచు ఎల మల్లేశ్, మండల కమిటీ ఉపాధ్యక్షులు జస్వంత్‌రెడ్డి, మండల నాయకులు ఎట్టయ్యగౌడ్, యాదగిరి వెంకటేశ్, షేక్‌మోమిన్ తదితరులు పాల్గొన్నారు.

లాల్‌గడిమలక్‌పేట్ గ్రామ కాంగ్రెస్ నూతన అధ్యక్షులుగా నేమూరి అర్జున్‌గౌడ్‌కు నియామక సర్టిఫికెట్‌ను అందజేసిన శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు

దోషులు ఎవరైనా కఠిన చర్యలు తీసుకుంటాం : జిల్లా పంచాయతీ అధికారి తరుణ్

పెద్దేముల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:
నిధుల దుర్వినియోగానికి పాల్పడిన ఎంతటి వారైన ఉపేక్షించేది లేదని జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ హెచ్చరించారు. పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామపంచాయతీలో గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి కమ్రోద్దిన్ విడబ్లుఎస్‌సి ఖాతా నుంచి రూ.10.20 లక్షలు దుర్వినియోగానికి పాల్పడినట్లు అభియోగం రావడంతో శనివారం పంచాయతీ కార్యాలయంలో యంపిఓ సుష్మ,సర్పంచ్ ఆర్.శ్రావన్, యంపిటిసి వై.శ్రీనివాస్, ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి సంజీవ్, ఉపసర్పంచ్ పద్మ,వార్డు మెంబర్లు మోహిద్,కిరణ్, బాలప్ప, శ్రీనివాస్, విఓ సరళ తదితరుల సమక్షంలో డిపిఓ ప్రాథమిక విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా డిపిఓ తరుణ్ మాట్లాడుతూ మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా విచారణ చేపట్టామని అన్నారు. ఓ వ్యక్తి తప్పుడు సంతకాలు చేసి దాదాపు రూ.10 లక్షలు దుర్వినియోగం చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని అన్నారు. దీంతో పాటు మరికొన్ని విషయాలను కూడా నోట్‌చేసుకోవడం జరిగిందని, వాటికి సంబందించిన రికార్డులను సీజ్ చేసామని అన్నారు.ఇందుకు సంబందించిన దోషులు ఎవరైన వదలిపెట్టె ప్రసక్తేలేదని హెచ్చరించారు. గ్రామ ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు చేసిన సుమారు రూ 98 వేలను కూడా ట్రెజరీలో జమచేయకుండా దుర్వినియోగానికి పాల్పడ్డట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. తప్పుడు వ్యక్తులపై అతి త్వరలో చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. దీనికి సంబందించిన అన్ని రికార్డులను పూర్తి స్థాయిలో జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామని అన్నారు. మంబాపూర్ గ్రామపంచాయతీలో జరిగిన దుర్వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని మిగతా అన్ని గ్రామ పంచాయతీలలో దీనికి సంబందించిన ఖాతాను ఆడిట్ నిర్వహించేందుకు సంబందిత అధికారులకు కోరడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి, గ్రామకమిటి అధ్యక్షుడు ధన్‌రాజ్,కుర్వ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

మంబాపూర్ జీపిలో ప్రాథమిక విచారణ చేపడుతున్న డిపిఓ

మండల అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానె నిధులు దుర్వినీయోగం : ఎంపిటిసి వై.శ్రీనివాస్

మండల పరిషత్ అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే గ్రామ పంచాయతీలో నిధులు దుర్వినియోగం అయ్యాయని యంపిటిసి వై.శ్రీనివాస్, వార్డు మెంబర్లు మోహిద్, కిరణ్‌లు ఆరోపించారు. సెప్టెంబర్ 2022 నుంచి డిసెంబర్ వరకు నిధులు దుర్వినియోగం అయిన సంబందిత అధికారులురికార్డులను చూడకపోవడం వారి నిర్లక్షానికి కారణమని అన్నారు. పంచాయతీ పన్నుల రూపంలో వసూలు చేసిన దాదాపు రూ. 98 వేలు ట్రెజరిలో జమచేయకున్న ఇంతవరకు అధికారులు దృష్టి పెట్టకపోవడం శోచనీయమని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్న సంబందిత అధికారుల అలసత్వం వల్ల పథకాలు నిర్విర్యమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసారు. మంబాపూర్ జీపిలో నిధులు దుర్వినియోగం అవుతున్నట్లు అనుమానాలు ఉన్నాయని ఇంతకు ముందు సంబందిత అధికారులకు పలుమార్లు విన్నవించిన వారు పట్టించుకోలేదని, ఫలితంగా రూ.10 లక్షలు దుర్వినియోగమయ్యాయని ఆవేదన వ్యక్తంచేసారు. ఉన్నతాధికారులు దృష్టిసారించి సంబందిత అధికారులపై, వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం

-బిజెపి జాతీయ నాయకులు,మధ్యప్రదేశ్ రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జి మురళీధర్‌రావు

అలియాబాద్ గ్రామ పరిధిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి జాతీయ నాయకులు మురళీధర్‌రావు,పాల్గొన్న మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, పలువురు నాయకులు

శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 29, ప్రభాతవార్త
పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వటంలో తెలంగాణ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని, ఇచ్చిన హామీలను వమ్ము చేస్తుందని బిజెపి జాతీయ నాయకులు, మధ్యప్రదేశ్ రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జి మురళీధర్‌రావు విమర్శించారు. శనివారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామ పరిధిలోని ఓ పంక్షణ్‌హాల్‌లో అసోసిషియేషన్ ఫర్ అకౌంటబుల్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సదస్సు-ప్రభుత్వ పథకాల వైఫల్యాలపై చర్చ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగ బిజెపి జాతీయ నాయకులు మురళీధర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కఠోరమైన పరిస్థితి ఉందని, దీనిపై ప్రతి ఒక్కరు ప్రశ్నించాలని, ప్రశ్నించే తత్వం రావాలని ప్రజల్లో మార్పు వస్తుందన్నారు. సిఎం చెప్పింది చేయరు, చేసేది చెప్పరు అంటూ ఆయన ఎద్దేవా చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న జర్నలిస్టులు కూడ ప్రజలకు అండగ ఉండాలని ఆయన సూచించారు. పేదలకు డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టులతో పాటు ప్రజలను కూడ మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇచ్చిన మాటను అమలు చేయకుండ మళ్లీ ఎలా మాటను నిలబెట్టుకుంటారని ఆయన ప్రశ్నించారు. జర్నలిస్టులు సామాజికంగ పనిచేస్తూ ప్రజలకు వారధిగ అండగ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు బుద్ధి శ్రీనివాస్, టిజెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, ఐఎఫ్‌డబ్ల్యుజె జాతీయ ఉపాధ్యక్షులు పి.నర్సింహ్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజమౌళి, దాసన్న, సహాయ కార్యదర్శి బాపూరావు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వి.శ్రీనివాస్, సిద్దిపేట అధ్యక్షులు ఎల్లయ్య, ఉపాధ్యక్షులు కనకయ్య, సిద్దాల రవి, మెదక్ జిల్లా అధ్యక్షులు రామయ్య, నిజాంబాద్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు మహేశ్‌గౌడ్, జిల్లా బిజెపి కార్యదర్శి హైమారెడ్డి,మేడ్చల్ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ అమరం మోహన్‌రెడ్డి, బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.రవీందర్‌గౌడ్, శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలా బిజెపి అధ్యక్షులు కైర యాదగిరి, నందాల శ్రీనివాస్, తూంకుంట మున్సిపాల్టీ బిజెపి అధ్యక్షులు పి.నర్సింహ్మరెడ్డి, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి కె.నర్సింగ్ రావు, నాయకులు వినోద్, పలువురు నాయకులు,పలువురు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

హకీంపేట్‌లో కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర

-పాల్గొన్న టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి హరివర్ధన్‌రెడ్డి, పార్టీ నాయకులు

హకీంపేట్‌లో కాంగ్రెస్ నాయకుల పాదయాత్రను ప్రారంభించిన టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి, పాల్గొన్న మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, పలువురు నాయకులు

శామీర్‌పేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త
తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని హకీంపేట్‌లో కాంగ్రెస్ నాయకుల పాదయాత్రను టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని హకీంపేట్‌లో తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర కొనసాగింది. హాథ్‌సే హాథ్‌జోడో యాత్రలో భాగంగ ఆయన పాదయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగ టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి హరివర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఇళ్లులేని ప్రతి ఒక్కరికి ఇంటి నిర్మాణం కోసం 5లక్షల రూపాయలు మంజూరు కావాలంటే కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని, అధికారంలోకి తీసుకరావాలని ప్రజలను కోరారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తున్నాయని ఆయన విమర్శించారు. సామాన్య ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగ ఉంటుందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పేదలను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆదరిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికలు ఎపుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీని గెలిపించటానికి సిద్దంగ ఉండాలని ఆయన సూచించారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో నియోజకవర్గ బిబ్లాక్ అధ్యక్షులు మహేశ్‌గౌడ్, తూంకుంట, శామీర్‌పేట కాంగ్రెస్ పార్టీల అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, వై.శంకర్‌గౌడ్, ఓబిసిసెల్ అధ్యక్షులు జి.రవి, ఎండి.షఫీయుద్దీన్, జిల్లా నాయకులు ఎం.శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్, జనార్దన్‌రెడ్డి, కౌన్సిలర్ ఎస్.మధుసూదన్‌రెడ్డి, మున్సిపాల్టీ నాయకులు వి.మురళీగౌడ్, పి.ధర్మారెడ్డి, హరిగోపాల్, జాఫర్, ఏ.రవీందర్, ఎన్.మల్లేశ్‌గౌడ్, పాండు, యాదగిరి, ప్రసాద్, మండల నాయకులు తుంకి బిక్షపతి, వై.నాగేశ్వర్‌గౌడ్, ఎ.భాస్కర్‌గౌడ్, నవీన్‌రెడ్డి, మున్సిపల్ నాయకులు దర్శన్‌గౌడ్ ఎన్.మహేందర్, ఏ.గౌతమ్‌గౌడ్, సందీప్, మధు, రాకేష్, భరత్‌రెడ్డి, హర్ష, నితిన్‌రెడ్డి, గురుచరణ్, తదితరులు పాల్గొన్నారు.

దళితుల హక్కుకు భంగం కలిగించకూడదు

-సమస్యలు ఉంటే తెలియజేయాలి

గుంటిగూడెంలో పొరహక్కుల దినోత్సవంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఘట్‌కేసర్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ 7వ వార్డులోని గుంటిగూడెంలో శనివారం పొరహక్కుల దినోత్సవం నిర్వహించారు. పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. దళితులకు ఉన్న హక్కులు, ప్రభుత్వ పథకాలు, కల్పించిన చట్టాలపై అధికారులు వారికి అవగాహన కల్పించారు. ఏమైనా సామాజిక సమస్యలు, అసమానతలు, అంటరానితనం వంటి సమస్యలు వస్తే తెలియజేస్తే తగిన విచారణ జరిపి పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈసందర్భంగా సమస్యలను అడిగి తెలుసకుకొని పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనియాదవ్, నాయబ్ తహశీల్దార్ సిహెచ్.భాస్కర్‌రెడ్డి, ఎస్ఐ అశోక్, మున్సిపల్ మేనేజర్ మర్రి అంజిరెడ్డి, మాజీ వార్డుసభ్యులు సల్లూరి నర్సింగ్‌రావు, నాయకులు రాములు, విజయ్, యాదగిరి, రవి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంచార్జి జిల్లా కలెక్టర్‌గా రాహుల్‌శర్మ

వికారాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త: ఇంచార్జి జిల్లా కలెక్టర్‌గా రాహుల్‌శర్మ ఆదివారం నుంచి వారం రోజుల పాటు కొనసాగనున్నారు. ప్రస్తుత జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఈ నెల 30వ తేదీ నుంచి మే 6వ తేదీ వరకు వ్యక్తిగత సెలవుపై వెళ్ళడంతో..ఆయన స్థానంలో ఇంచార్జి జిల్లా కలెక్టర్‌గా జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ కొనసాగనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

వంతెన, సబ్‌స్టేషన్‌ల నిర్మాణం కోరుతూ ఎమ్మెల్యేకు వినతి

ఆమనగల్లు, ఏప్రిల్29, ప్రభాతవార్త:
మంగళపల్లి-చెన్నారం ప్రధాన రహదారిపై ఉన్న వాగుపై వంతెన నిర్మాణం, మంగళపల్లిలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టి ధీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం చూపాలని ఆమనగల్లు మండల వైస్ ఎంపిపి జక్కు అనంతరెడ్డి కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్‌ను కోరారు. వర్షాకాలంలో వాగు పారడంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోతున్నాయని, ముఖ్యంగా చుట్టు ప్రక్కల ప్రాంతాల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంగళపల్లి గ్రామంలోని రెండు ప్రధాన సమస్యలను పరిష్కారించాలని కోరుతూ శనివారం మంగళపల్లి గ్రామ రైతులు, ప్రజలతో కలిసి వైస్‌ఎంపిపి జక్కు అనంతరెడ్డి హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో కలుసుకుని వినతిపత్రం అందజేశారు. మంగళపల్లి -చెన్నారం గ్రామాల సరిహద్దులో ఉన్న వాగుపై వంతెన నిర్మాణం, మంగళపల్లి గ్రామంలో విద్యుత్ సమస్య వేధిస్తుందని, గ్రామంలో ప్రత్యేక సబ్‌స్టేషన్ నిర్మాణం చేపడితే మంగళపల్లితోపాటు సమీప గ్రామాలలో తలెత్తుతున్న విద్యుత్ సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయని వివరించారు. మంగళపల్లి గేటు సమీపంలో సబ్‌స్టేషన్‌కు అనువైన స్థలం ఉందని ఆయన ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కాగా రెండు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామి ఇచ్చినట్లు వైస్ ఎంపిపి జక్కు అనంతరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మంగళపల్లి గ్రామవాసులు గండికోట శంకర్, ఉపసర్పంచ్ సాయికుమార్, మాజీ ఉపసర్పంచ్ గండికోట మురళి, శ్రీశైలంయాదవ్, తానయ్య, యాదయ్య, శివ ఉన్నారు.

మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:
మండలంలోని కొర్రెముల గ్రామంలో ఇటీవల మృతి చెందిన నలుగురు కుటుంబ సభ్యులకు గ్రామ సర్పంచ్ వెంకటేశ్ గౌడ్ ఆధ్వర్యంలో 20 వేల రూపాయలు శనివారం పంపిణీ చేసినట్లు తెలిపారు. గ్రామంలో ఇటీవల మృతి చెందిన వారిలో బొడ్డు లలిత, కుర్రి కలమ్మ, చిప్పల మల్లయ్య, బండిరాల శ్రీనివాస్‌లు మృతి చెందారు. పంపిణీ చేసిన నగదు మంత్రి మల్లారెడ్డికి చెందిన ట్రస్టు ద్వారా అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బొడ్డు నాగార్జున, నాయకులు ఉడుగుల సత్యనారాయణ, దయ్యాల ఆంజనేయులు, మాటూరి రవి తదితరులు పాల్గొన్నారు.

ఎదురెదురుగా బైకులు ఢీకొని కూలీ మృతి

వికారాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:
ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొని ఓ కూలీ మృతి చెందిన సంఘటన వికారాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. సీఐ టంగుటూరి శ్రీను తెలిపిన వివరాలిలాల ఉన్నాయి. బీహార్ రాష్ట్రానికి చెందిన గఫర్, రహీం లు రోజు కూలీ చేసుకుంటూ వికారాబాద్ లో నివాసం ఉంటున్నారు. కూలీ పని నిమిత్తం వికారాబాద్ పట్టణం బీటీఎస్ కాలనీకి చెందిన కొత్తూరు జగదీశ్వర్ వద్దకు కూలీ పని నిమిత్తం వెళ్ళారు. మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో చాయ్ తాగేందుకు నస్కల్ పరిగి రోడ్డులో బైక్‌పై వెళ్తుండగా, పరిగి నుంచి వికారాబాద్ వైపు పల్సర్ బైక్‌పై వస్తున్న వ్యక్తి ఢీకొట్టాడు. దీంతో గఫర్, రహీంలకు తీవ్ర గాయాలు కాగా, అక్కడే ఉన్న కొందరు వ్యక్తులు పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. వారికి ప్రథమ చికిత్స చేసి నగరంలోని ఆసుపత్రికి వైద్యులు సిఫార్సు చేశారు. నగరంలోని ఆసుపత్రికి తీసుకెళ్తుంగా, రహీం(28) మార్గమద్యలో మృతి చెందగా, గఫర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీను తెలిపారు.

రంగుల కళలకు ఏడాది పూర్తి

శామీర్‌పేట ఏప్రిల్29,ప్రభాతవార్త : ఏలియన్స్ టాటూ హైదరాబాద్ స్టూడియో తొలి వార్షికోత్సవం ఏప్రిల్29న జరిగింది.కేవలం ఏడాది వ్యవధిలోనే ఈ స్టూడియో నగరం అంతటా టాటూ ఔత్సాహికులు ప్రేమించే గమ్యస్థానంగా మారింది.వార్షికోత్సవ కార్యక్రమం కళలు,జ్ఞాపకాల వేదుక,స్టూడియోకు చెందిన ప్రతిభావంతులైన కళాకారులు లైవ్ టాటూ ప్రదర్శనలు,వారి విభిన్న శైలులు,పద్ధతులను ప్రదర్శిస్తారు.ఇంకా అనేక కార్యకలాపాలు,సర్‌ప్రైజ్‌లు కూడా ఉంటాయి.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...మా వ్యాపారం ప్రారంభించిన మొదటి సంవత్సరంలో సాధించిన విజయాలకు మేము చాలా గర్వపడు తున్నాము.అన్నారు.

కాలనీల్లో సమస్యలు తీర్చాలంటూ కౌన్సిలర్ లక్ష్మినాగేశ్‌కు వినతి

తూంకుంట మున్సిపాల్టీలోని 7వ వార్డులోని కాలనీల్లో సమస్యలు తీర్చాలని కౌన్సిలర్ ఎద్దు లక్ష్మినాగేశ్‌కు వినతిపత్రం అందజేసిన కాలనీవాసుల దృశ్యం

శామీర్‌పేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త
తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని 7వ వార్డులో ఉన్న మొగుళ్ల చంద్రారెడ్డి కాలనీలో సమస్యలు పరిష్కరించాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని ఆ వార్డు కౌన్సిలర్ ఎద్దు లక్ష్మినాగేశ్‌కు ఆ కాలనీవాసులు వినతిపత్రాన్ని అందజేశారు. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని మొగుళ్ల చంద్రారెడ్డి కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతూ కౌన్సిలర్ లక్ష్మినాగేశ్‌కు విన్నవించారు. ఆ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని నిర్మించాలని, రోడ్డుల్లో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని, ఓపెన్ జిమ్ సౌకర్యం కల్పించాలని, పార్కులో వాకింగ్ జోన్ ఏర్పాటు చేయాలని, ప

నోరూరించే ముంత మామిడి

విక్రయానికి సిద్ధంగా ఉన్న ముంద మామిడి ఫలాలు దృశ్యం

నందిగామ ఏప్రిల్29,ప్రభాతవార్త :
మామిడి పండును అమృతంతో సమానంగా పేర్కొంటారు.పండ్లలో రారాజుగా ముంతమామిడికి ఉంది.ఆరుచి అమోఘం ,అద్భుతం అనిర్వచనీయం,పసుపు,ఆకుపచ్చ రంగుతో నిగనిగలాడే మామిడి ఫలాలను ఆరేళ్ల చిన్నారుల నుండి అరవై ఎళ్ల ముసలి వరకు ఇష్ట పడుతున్నారంటే అతిశయోక్తి లేదేమో.ఈ ముంత మామిడి నందిగామ మండలం జాతీయ రహదారులపై,ముఖ్యకూడళ్ల వద్ద వ్యాపారులు కిలో రూ.65పై చిలుకు విక్రయిస్తూన్నారు.ఈ ముంత మామిడి అరకిలో నుండి కిలోన్నర వరకు సైజు ఉండి అందరికి నోరూరిస్తుంది.

ఇంటి నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ చేయూత

తలకొండపల్లి ఏప్రిల్29,ప్రభాతవార్త :
తలకొండపల్లి మండల పరిధిలోని దేవునిపడకల్ గ్రామంలో ఉప్పల చారిటుబల్ ట్రస్ట్ ఆధ్వర్వంలో పూర్తి ఇండ్ల నిర్మాణం అసంపూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా శనివారం నిరుపేద కుటుంబానికి చెందిన దాస బాలమణి ఇంటి నిర్మాణం కోసం జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల ట్రస్ట్ ద్వారా ఇసుక,ఇటుక ,సిమెంట్‌ను అందజేశారు.ఈ సందర్భంగా నిరుపేద కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు జోగు రమేష్ ,యువ నాయకుడు చెవిటి విజయ్ కుమార్,స్థానిక ఎంపిటిసి రఘు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

తలకొండపల్లి ఏప్రిల్29,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామపంచాయతీలో స్వయంభు శ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో నల్లబొయు శ్రీధర్ రెడ్డి నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతంలో ఐక్యత ఫౌండేషన్ అధ్యక్షుడు సుంకిరెడ్డి కృష్ణా రెడ్డి దంపతులు మరియు ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్,నరేందర్ గౌడ్,భరత్, యాదయ్య,శివ విజయ్,మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

మే 6న మండల సర్వసభ్య సమావేశం

తలకొండపల్లి ఏప్రిల్29,ప్రభాతవార్త :
తలకొండపల్లి మండల సర్వసభ్య సమావేశం వచ్చేనెల 6న నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో శ్రీకాంత్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.మం డల పరిషత్ అధ్యక్షురాలు తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ అధ్యక్షతన నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి మండలంలోని అందరూ ప్రజా ప్రతనిధులు ,అధికారులు విధిగా హాజరు కావాలన్నారు.మే 6న ఉదయం 10 : 30 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,నాగర్ కర్నూల్ ఎంపి పోతుగంటి రాములు,ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి,హాజరవుతున్నందున అందరూ విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

నర్సరీ నిర్వహణ సరిగ్గా ఉండాలి

నర్సరీని పరిశీలిస్తున్న ఏపిఓ ప్రవల్లిక

జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 29,(ప్రభాతవార్త): గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వార ఏర్పాటు చేసిన నర్సరీల నిర్వహాన సరిగ్గా ఉండాలని ఏపిఓ ప్రవల్లిక అన్నారు. శనివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సరీలో మొక్కల పెంపకం జాగ్రత్తగా ఉండాలని అన్నారు. మొక్కలకు ఎప్పటికప్పుడు నీరు అందించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కుమార్ తదితరులు ఉన్నారు.

ఫంక్షన్‌హాల్ స్థలం మార్చాలంటూ ఎమ్మెల్యేకు వినతి

ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న సదర్ కమటి సభ్యులు

జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 29,(ప్రభాతవార్త):
జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో ముస్లింల కోసం పంక్షన్ హాల్ నిర్మాణం కోసం స్థలం ఏర్పాటు చేశారు. కాగ మండల కేంద్రంలోని స్మశాన వాటిక పక్కన పంక్షన్ హాల్ ఉండడం వల్లన రాబోవు రోజుల్లో ఇబ్బంది పడాల్సి వస్తుందని తెలిపారు. అందువల్లన పంక్షన్ హాల్ స్థలం పద్మారం చౌరస్తాకి మార్చాలని వేడుకున్నారు. దీనికి ఎమ్మెల్యే సానుకులంగ స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదర్ కమిటీ అధ్యక్షుడు ఎక్బాల్, ఇంతియాజ్, హాలిం, జాని, రఫిల్, హైమద్, మహముద్, కైసర్, వసిం, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌పిఎల్ - 1 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

యాచారం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామంలో ఓం యూత్ ఆధ్వర్యంలో ఎన్‌పిఎల్ - 1 క్రికెట్ టోర్నమెంట్‌ను గ్రామ సర్పంచ్, బిజెపి జిల్లా కార్యదర్శి దేరంగుల రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక ధారుడ్యాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యతను, స్నేహ భావాన్ని పెంపొందిస్తాయన్నారు. క్రీడాకారులు క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభను కనబర్చి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వినోద్‌కుమార్, ఓం యూత్ అధ్యక్షుడు శేఖర్, యాదగిరి, స్వామి, శేఖర్, వెంకటేష్, సురేష్, రాజు, శ్రీనివాస్, గిరీష్, జంగయ్య, యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడా దుస్తులను ఆవిష్కరించారు.

క్రీడా దుస్తులను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేయాలి

-ఎంపి రాములు, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్,ఫిబ్రవరి 29 ప్రభాతవార్త :
గ్రామాలలో నెలకొన్న సమస్యలను ప్రజా ప్రతినిధులు అధికారులు పర్యటించి తక్షణమే పరిష్కరించాలని ఎంపి రాములు,ఎమ్మెల్సీ కసరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఎంపిపి కమ్లి మోత్యానాయక్ అధ్యక్షతన జరిగిన కడ్తాల్ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎంపి రాములు, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా మండల ప్రజా పరిషత్ బడ్జెట్ వివరాలు గోప్యంగా ఉంచుతున్నారని వైస్ ఎంపిపి సభా దృష్టికి తెచ్చారు. ఎంపి రాములు, ఎమ్మెల్సీ కాశిరెడ్డి నారాయణరెడ్డిలు మాట్లాడుతూ త్వరలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మండలంలోని అన్ని గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని వారు సూచించారు. జడ్పీటిసి దశాబ్‌నాయక్ మాట్లాడుతూ మండలంలోని రావిచెడ్, గ్రామ పంచాయతీలో మద్దిలకుంట తండాలో మిషన్ భగీరథ నీరు అందడం లేని సభా దృష్టికి తీసుకువచ్చారు. ఎంపి రాములు మాట్లాడుతూ ఎంపిడిఓ అధికారులు రాబోయే వేసవికాలం దృష్టిలో పెట్టుకుని త్రాగునీరు సమస్య రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మండలంలోని ఎంపిటిసి సభ్యులందరికి జనాభా ప్రాతిపదికన సమానంగా నిధులు కేటాయించడం లేదని ఎంపిటిసిలు గోపాల్, లచ్చిరాం నాయక్ ఎంపిడిఓ రామకృష్ణపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన సమానంగా నిధులు కేటాయించాలని ఎంపిపికి ఎంపి రాములు సూచించారు. అటవి ప్రాంతంలో ఉన్న పల్లె చల్కతండా, నూతన గ్రామ పంచాయతీ, అంగన్‌వాడి, పాఠశాల భవనాలకు అటవి సిబ్బంది అభ్యంతరం చెప్పరాదని ఎంపి సూచించారు. ఇటివల కురిసిన

సర్వసభ్య సమావేశంల మాట్లాడుతున్న ఎంపి రాములు, ఎమ్మెల్సీ కాశిరెడ్డి నారాయణరెడ్డి

వర్షాల కారణంగా పంట నష్టం వివరాలపై అధికారులకు పంపాలని ఎఓకు సూచించారు. కో ఆప్షన్ సభ్యులు జాంగిర్ బాబా మాట్లాడుతూ ఇటీవల మాట్లాడుతూ మాక్క మాదారం గ్రామంలో అయిన దాడిలో 100 గొర్రెలు మృతి చెందాయి. మృతి చెందిన గొర్రెలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని వారు సభ దృష్టికి తెచ్చారు. కడ్తాల్ మండలంతో పాటు అన్ని గ్రామాల్లో వెంచర్‌లో 10 శాతం ల్యాండ్ జిపికి కేటాయించడం లేదని, అధికారులు చర్యలు తీసుకోవడం లేదని సభా దృష్టికి తెచ్చారు. మండలానికి సర్వేయర్లు నియమించాలని ఎంపిటిసి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. రావిచేడ్ గ్రామ పరిధిలోని మద్దెలకుంట తండా రోడ్డును ఎందుకు చేపట్టడం లేదని జడ్పీటిసి ప్రశ్నించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలకు అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, కడ్తాల్ సర్వసభ్య సమావేశానికి విచ్చేసిన కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపిలు రాములును ఎంపిపి కమ్లి మోత్యనాయక్,

ఎంపి రాములు ఎమ్మెల్సీ కాశిరెడ్డి నారాయణరెడ్డిని సన్మానిస్తున్న ప్రజా ప్రతినిధులు

వైస్ ఎంపిపి ఆనంద్,మండల ప్రజా ప్రతినిధులతో శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటిసి దశరథ్‌నాయక్, వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్, ఎంపిడిఓ రామకృష్ణ, తహసిల్దార్ మురళీకృష్ణ,ఎంపిఓ మధుసూదనాచారి, ఎంఈఓ సర్దార్ నాయక్, సిడిపిఓ సక్కుబాయి, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు గూడూరు లక్ష్మినరసింహారెడ్డి, యాదయ్య, సులోచన, సాయిలు, సుగుణమ్మ సాయిలు, పోతుగంటి శంకర్, సేవ్య, భాగ్యమ్మ, లోకేష్ నాయక్, హరిచందునాయక్, ఎంపిటిసి సభ్యులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, నిర్మల కాశినాథ్‌రెడ్డి, లచ్చిరాంనాయక్, ఉమావతి బుగ్గయ్యగౌడ్, అద్దాల రాముడు, ప్రియ రమేష్, గోపాల్ పాల్గొన్నారు.

అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలులో తెలంగాణా ఆదర్శం : ఎమ్మెల్యే పట్నం

అభివృద్ధి పనులను ప్రారంబిస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

బొంరాస్‌పేట్,ఏప్రిల్ 29ప్రభాతవార్త
దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు దేశంలోనే తెలంగాణా ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.శనివారం బొంరాస్‌పేట్ మండలంలోని దుప్చర్ల గ్రామంలో పల్లె ప్రకృతి వనం,సీసీ రోడ్లు,స్మశాన వాటికి,క్రీడా ప్రాంగణం తదితర అభివృద్ధి పనులను ప్రారంబించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ పల్లె ప్రకృతి వనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారని చెప్పుకొచ్చారు.అన్ని గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి జరపాలని, ఈ అభివృద్ధికి గ్రామ ప్రజలు ముఖ్యంగా ముందుండాలని తెలిపారు.పచ్చదనం,పారిశుద్ధ్యం,పల్లె ప్రగతి ముఖ్య లక్ష్యమని,రైతు వేదిక భవనం మన అందరి రైతులదని,ప్రతి రైతుకు ఎలాంటి సమస్య ఎదురైన ఇక్కడ ఉన్నా అధికారితో సమస్యలపై పరిష్కరించుకోవచ్చన్నారు.గ్రామ పంచాయతీలకు ప్రతి నెల నేరుగా నిధులు ఇస్తున్న ఏకైక రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణా అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి గ్రామంలో డంపింగ్ యార్డు,పల్లె ప్రకృతి వనం,స్మశాన వాటికల నిర్మాణం చేసుకోవడం జరిగిందన్నారు.అలాగే సమావేశంలో డ్రేనేజీలు,మిషన్ భగీరథ నీరు,విద్యుత్, వంగిపోయిన కరెంట్ స్థంబాలు,శిధిలావస్థలో ఉన్న భవనాలు,రోడ్లు తదితర సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.కార్యక్రమంలో ఎంపీపీ హేమీభాయి,వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి,పీఏసీఎస్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కోట్ల యాదగిరి,సర్పంచ్‌లు చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో విజయం సాధించండి

-విజిలెన్సు సిఐ చరమందరాజు

పరీక్షలకు అవసరమైన సామాగ్రి అందజేస్తున్న సిఐ గజ్జె చరమందరాజు

ఆమనగల్లు, ఏప్రిల్29, ప్రభాతవార్త: పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు సన్నదం అవుతున్న అభ్యర్థులు ఆత్మవిశ్వాసంతో తుది పరీక్షలకు హాజరుకావాలని స్నేహ హస్తం ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు, నల్లగొండ జిల్లా విజిలెన్సు సిఐ గజ్జె చరమందరాజు అన్నారు. ఆమనగల్లు పట్టణానికి చెందిన స్నేహ హస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన పలువురు అభ్యర్థులు పోలీస్‌కానిస్టేబుల్ తుది పరీక్షలకు అర్హత సాధించారు. ఆదివారం వీరికి చివరి అంకం పరీక్షలు ఉండడంతో శనివారం ఫౌండేషన్ అధ్యక్షుడు తల్లోజు చంద్రశేఖర్ అధ్యక్షతన ఫౌండేషన్ సన్నాహక తరగతులు నిర్వహించింది. కార్యక్రమానికి చరమందరాజు ముఖ్య అతిథిగా హాజరై అభ్యర్థులకు తుది పరీక్షలలో అవలంభించవలసిన పద్ధతులు, సలహాలు, సూచనలు అందజేశారు. అన్ని పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు చివరి పరీక్షలకు ఆత్మవిశ్వాసంతో పాల్గొని తమ కలలను సాకారం చేసుకోవాలని సూచించారు. కాగా 2022 ఏడాదిలో పోలీస్ ఉద్యోగాల నోటిఫికేషన్ వెలువడిన నాటి నుండి చరమందరాజు నేతృత్వంలో స్నేహహస్తం ఫౌండేషన్ పోలీస్‌ఉద్యోగార్థులకు ఫిజికల్ టెస్టు, థియరీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించి అన్ని విధాలుగా సన్నద్దం చేసిన విషయం పాఠకులకు విధితమే. శిక్షణ పొందిన వారిలో అధిక శాతం అభ్యర్థులు తుది పరీక్షలకు ఎంపికైనట్లు ఫౌండేషన్ ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కోశాధికారి లింగంపల్లి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: జగదీష్‌నాయక్

సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేస్తున్న సర్పంచ్ జగదీష్‌నాయక్

యాచారం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త
ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని అర్హులైన నిరుపేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ జగదీష్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని తక్కెళ్లపల్లి తండాకు చెందిన రమావత్ కమిలిభాయికి రూ. 41 వేలు, సభావత్ దీపకు రూ. 36 వేలను ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సర్పంచ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరి సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో ఏవైనా సమస్యలు నెలకొంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఇస్లావత్ భాస్కర్ తదితరులు ఉన్నారు.

చించోడులో హత్ సే హత్ జోడో యాత్ర

ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, ఏప్రిల్ 29, (ప్రభాతవార్త) :
ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని చించోడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం హత్ సే హత్ జోడో యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ పార్టి నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి, తదితర సీనియర్ నాయకులు హాజరై ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, చల్ల శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రాజు, సుదర్శన్, ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, ఎలికట్ట శ్రీశైలం, తుపాకుల శేఖర్, బసప్ప, మల్లారెడ్డి, శ్రీను నాయక్, బుచ్చయ్య,, సాములయ్య, మాజీ సర్పంచి ర్యాకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంజనేయ స్వామి పల్లకి సేవ

పల్లకి సేవలో పాల్గొన్న కౌన్సిలర్ ఈశ్వర్ రాజు, తదితరులు

షాద్‌నగర్, ఏప్రిల్ 29, (ప్రభాతవార్త) :
షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని సోలీపూర్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీ ఆంజనేయల స్వామిదేవాలయంలో ఆలయ అభివృద్ధి కమిటి సభ్యుడు లతాశ్రీ శ్రీశైలంగౌడ్ ఆధ్వర్యంలో స్వామి పల్లకి సేవను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ 7వ వార్డు కౌన్సిలర్ ఈశ్వర్ రాజు దంపతులు హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఊరేగింపుస్తు భక్తులు, భజన మండలి సభ్యులు భక్తీ గీతాలు ఆలపిస్తూ భజనలు చేశారు. భారీగా తరలి వచ్చిన భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పూజారులు అందజేసిన తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదేవిధంగా దాతలు పలువురు భక్తులకు పులిహోర ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అన్నారం రఘు గౌడ్,, గడ్డమీద రమేష్, సుప్ప నర్సింలు, రఘునందన్‌రెడ్డి, లక్ష్మణ్, కిషన్ నాయక్, నారాయణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

బాధిత కుటుంబానికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్, ఏప్రిల్ 29, (ప్రభాతవార్త) : ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కొండన్నగూడ గ్రామానికి చెందిన వంశీయాదవ్ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండటంతో శనివారం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ రూ.1లక్ష 50వేల రూపాయల చెక్కును అంతని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ... నిరుపేదలకు సీఎం సహాయ నిధి వరంలా మారిందని, ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి తగిన సహాయం అందజేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి శ్రీనివాస్‌యాదవ్, గ్రామస్థులు, బాధిత కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన మేడే వేడుకలు నిర్వహించాలి: ఆలంపల్లి నర్సింహ

యాచారం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త
ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని సీపీఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ అన్నారు. శనివారం యాచారం మండల కేంద్రంలోని సీపీఎం పార్టీ సుందరయ్య స్మారక కేంద్రంలో పార్టీ జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కార్మికులకు 8 గంటల పని విధానం కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో కార్మికుల కనీస వేతనం కోసం జరిగిన వీరోచిత పోరాటమే కార్మిక దినోత్సవం అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరిస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందని తెలిపారు. బ్యాంకులు, బొగ్గు గనులు, ఇన్స్యూరెన్స్, రోడ్డు, రైళ్లు, ఓడరేవులను ప్రైవేటీకరణ చేస్తుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచడం సిగ్గుచేటన్నారు. కార్మికుల హక్కుల కోసం, కనీస వేతనం, సమాన పనికి సమాన వేతనం అమలుపై, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణకై పోరాడాలని పిలుపునిచ్చారు. అన్ని గ్రామాల్లో మే 1న మేడే ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. యాచారం మండల కేంద్రంలో నిర్వహించే ప్రపంచ కార్మిక దినోత్సవ సభకు కార్మికులు, కర్షకులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు పెరుమాండ్ల అంజయ్య, ఆలంపల్లి జంగయ్య, మండల కమిటీ సభ్యులు పిరటి వెంకటయ్య, అమీర్‌పేట మల్లేష్, కావలి జగన్, ఎంజె వినోద్ కుమార్, తావు నాయక్, ముచ్చర్ల లాజర్, ఉడుతల జంగయ్య, పార్టీ నాయకులు ఆంజనేయులు, గడ్డం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మే 1న కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

యాచారం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త
మే 1వ తేదీన స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా అర్హులైన లబ్దిదారులకు మంజూరైన 117 కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు తహసీల్దార్ సుచరిత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ద్వేషించేవారిని ప్రేమించడం మానవనైజంగా అలవర్చుకోవాలి - మంత్రి సబితారెడ్డి

కందుకూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త: ద్వేశించే వారిని ప్రెమించడం మానవనైజంగా అలవర్చుకోవాలని రాష్ట్ర విద్యాశాఖమాత్యులు పి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం కందుకూరు మండలం నేదునూరు గ్రామంలో క్రిష్టియన్ చర్చి 75 వ వజ్రోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతు ఇలాంటి వేడుకలను జరుపుకోవడం అనందకరమన్నారు. 17 కుటుంబాలతో ప్రారంబమైన ఈ సంస్థ 75 సంవత్సరాల కాలంలో కుటుంబాలు విస్తరించడం వటవృక్షంగా పెరగడం అన్ని కుటుంబాలు కలిసికట్టుగా ఉంటు బగవంతుని సన్నిధిలో ఇలాంటి వేడుకలను జరుపుకోవడం అబినందనీయ మన్నారు. దాని ద్వారా ప్రెమ అభిమానం లబిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఈకార్యక్రమాన్ని అస్వాదించడం మీకుటుంబ సభ్యురాలుగా అనుబూతి పొందడం అనందంగా ఉన్నదన్నారు. కేసిఅర్ నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అన్ని మతాల ప్రజలను సమ దృష్టితో చూస్తుందని అవకాశాలు కల్పిస్తుందన్నారు. ఈ సంస్థ వారికి తమవంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, సర్పంచ్ రామక్రిష్ణారెడ్డి, ఎంపిటిసి ఇందిరాదేవేందర్, పిఎసిఎస్ చేర్మెన్ చంద్రశేఖర్, అయా గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, డైరెక్టర్‌లు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

జూనియర్ పంచాయితీ కార్యదర్శులకు కో ఆప్షన్ సభ్యుడు మద్దతు

జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 29,(ప్రభాతవార్త): తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తు జూనియర్ పంచాయితీ కార్యదర్శులు నిర్వహించిన సమ్మె శనివారం రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండల కో ఆప్షన్ మెంబర్ కోనెరు నర్సింగరావు వారికి మద్దతు తెలిపారు. జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమస్యల సాధన కోసం తమ వంతు కృషి తప్పని సరిగా చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు మల్లేష్, రాజు, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు

సిఎం సహాయనిధి పేదలకు వరం

లబ్దిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

కొత్తూర్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :
సీఎం సహాయనిధి నుంచి వచ్చే చెక్కుల వల్ల సామాన్యులకు కొండంత అండగా మారిందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తెలిపారు. కొత్తూర్ మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెలే్య అంజయ్య యాదవ్ మున్సిపల్ మున్సిప్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవే

జిల్లా వ్యాప్తంగా నాకాబందీ

-జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలలో నాకాబందీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు. నాకాబందీ ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా మొత్తం 1349 వాహనాలు తనిఖీ చేయడం జరిగిందని అందులో ద్విచక్ర వాహనాలు 358, త్రీచక్ర వాహనాలు 101, నాలుగు చక్రాల వాహనాలు 548 మరియు ఇతర వాహనాలు 342 ఉన్నాయని వెల్లడించారు. ఇందులో 14 వాహనాలు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఎప్పుడైనా నాకాబందీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని దయచేసి జిల్లా ప్రజలు అందుకు సహకరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

మంత్రి సబితారెడ్డికి కార్యదర్శులు వినతి

మంత్రి సబితారెడ్డికి వినతిపత్రం ఇస్తున్న జెపిఎస్/ఒపిఎస్ కార్యదర్శులు

కందుకూరు, ఎప్రిల్ 29, ప్రభాతవార్త: పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతు శనివారం కందుకూరు మండల జెపిఎస్/ఒపిఎస్ కార్యదర్శులు శనివారం కందుకూరు మండలంలో పర్యటించిన మంత్రి సబితారెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సదర్భంగా సంఘం ప్రతినిదులు మాట్లాడుతు జెపిఎస్ సెక్రెటరీలు ప్రొబేష్టరీ టైం ముగిసినా ఇంకా రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తింపు పొందలేదన్నారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా బాద్యతలు నిర్వహిస్తున్న పనికి తగిన గుర్తింపు లేదన్నారు. ప్రొబెష్టరీ టైం ముగిసిన వారందరిని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని ఒపిఎస్ కార్యదర్శులను సహితం రెగ్యులరైజేషన్ చేయాలని విన్నవించారు. ఈ విషయమై మంత్రి స్పందిస్తు ఈ విషయాన్ని ముఖ్య మంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకువెల్లి న్యాయం జరిగేలా చూస్తానని బరోసా కల్పించారు. పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు ఇబ్బందులు రాకుండా ప్రభుత్వానికి సహకరించాలని కొరారు.

మే 4న రేణుకా ఎల్లమ్మ జాతర ఉత్సవాలు

కోట్‌పల్లి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త; కోట్‌పల్లి మండల పరిధిలోని నాగసాన్‌పల్లి గ్రామంలోని రేణుకా ఏల్లమ్మ జాతర ఉత్సవాలు మే 4న గురువారం నాడు భజన కార్యక్రమం ఉంటుందని టెంపుల్ పూజారి మాణేమ్మ తెలిపారు. 5,న శుక్రవారం రోజున తీర్థ ప్రసాద వితరణ భోజనలు ఉంటుందన్నారు, ఈ జారతకు చుట్టు పక్కల గ్రామస్థులు పెద్దలు, భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గోలని ఆమె పేర్కొన్నారు,

కార్మిక సంఘాలను చీల్చితే ఖబడ్దార్ : సిఐటియు

తాండూరు టౌన్ ఏప్రిల్29,ప్రభాతవార్త : కార్మికుల సమ్మెలను ధర్నాలను అణిచివేస్తూ కార్మికులపై కుట్రలు చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘాలు మోసం చేస్తున్నారని తాండూరులో మే డే పేరుతో కార్మికులను చీల్చి కుట్రలు చేస్తే కార్మిక సంఘం నాయకుడికి ఖబర్దార్ అని సిఐటియు నాయకులు హెచ్చరించారు. శనివారం తాండూరు పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు మే డే వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం నిర్వహించే మే డేకు సిఐటియు కార్మిక సంఘాల నిర్వహించే మేడేకు సంబంధం లేదని కార్మికులందరూ గమనించాలని తెలిపారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అరాచకాలు కార్మికుల సమ్మెలు, ధర్నాలు చేస్తే కార్మికులపై అక్రమ కేసులు పెడుతూ ఉద్యోగులను తొలగించిన విద్యుత్ కార్మికులే దీనికి నిదర్శనమని వారు చేస్తున్న మోసాలని గమనించాలని తాండూరు పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించే మేడే కార్యక్రమం జెండా ఆవిష్కరణను విజయంతం చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జైపాల్, వెంకటయ్య పాల్గొన్నారు.

సర్పంచ్ తీరుపై మండిపాటు

తలకొండపల్లి ఏప్రిల్29,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నీటి శుద్ధి కేంద్రాన్ని ఓపెనింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు పలువురు అడుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....సర్పంచ్ ఏకపక్ష నిర్ణయంతో గ్రామపంచాయతీ భవనానికి శిలాఫలకం ఏర్పాటే చేసిన విషయంలో ఎలాంటి ప్రొటోకాల్ లేకుండా సర్పంచ్ ఏకపక్షాన ఎలాంటి ప్రజాక్షేత్రంలో లేని ఆల్లోజు ఆచారి పేరు పేట్టడం మరియు స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, జడ్పిటిసి ఉప్పల వెంకటేష్, ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్, సింగల్ విండో డైరెక్టర్ రఘువర్ధన్ రెడ్డిల పేర్లు లేకపోవడంతో ఉప సర్పంచ్ సుధాకర్ వార్డు సభ్యులు రవీందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి చైతన్య రామకృష్ణా రెడ్డి, ఎంపిటిసి సుధాకర్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు అడ్డుకోవడం జరిగింది. రాజకీయ దురుద్దేశంగా ఏర్పాటు చేసినటువంటి నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడంలో సర్పంచ్ అవివేకం గ్రామ ప్రజలు గమనిస్తూనే ఉన్నారని మండిపడ్డారు. దీనికి నిరసనగా రాబోయే రోజులలో సర్పంచ్‌కి తగిన బుద్ధి చెప్పారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జంగయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు నిదురం చెన్నయ్య, మాజీ సర్పంచ్‌లు గంజీ శ్రీనివాసులు, రాములు, కటికేల శేఖర్ యాదవ్, శ్యామ్ సుందర్ రెడ్డి, యాదయ్య, కటికల మల్లేష్, బక్కి వెంకటేష్, సింహా రెడ్డి, రాఘవచారి, చాకలి నారాయణ ,చాకలి పెద్దయ్య, బండ నారాయణ సాలయ్య వడ్డే బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నమ్మెకు మద్దతు తెలుపుతున్న మండల సర్పంచులు,సిబ్బంది

పెద్దేముల్‌లో నిరవధిక సమ్మెలో పాల్గొన్న జేపిఎస్‌లు

ధారుర్ మండలంలో పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న నిరసనకు మద్దతు తెలుపుతున్న సర్పంచ్‌లు

కోట్‌పల్లి మండల కేంద్రంలో విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు,

పంచాయతీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

కుల్కచర్ల మండలంలో

కుల్కచర్ల ఎప్రిల్ 29 ప్రభాతవార్త; జూనియర్ పంచాయతి కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కుల్కచర్ల సర్పంచ్ సౌమ్య వెంకట్‌రాంరెడ్డి, సర్పంచుల సంఘం మండల అద్యక్షుడు శంకర్‌నాక్ అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయం ఎదుట పంచాయతి కార్మికులు చేపట్టిన నిరవదిక సమ్మెను రెండవ రోజు కొనసాగించారు. కార్యక్రమానికి కుల్కచర్ల మండలానికి చెందిన వివిధ గ్రామాల సర్పంచులు, ఉపాది హమి ఉద్యోగులు, సిబ్బంది సంఘీభావంగా మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారధిగా నిలుస్తున్న పంచాయతి కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎత్తుకాల్పతండ సర్పంచ్ శంకరమ్మ లోక్యనాక్, సాల్వీడ్ సర్పంచ్ బాలయ్య, అల్లాపూర్ సర్పంచ్ శి వి బాలునాయక్, ఉపాది హమి ఎపిఒ వెంకటేష్, జూనియర్ పంచాయతి కార్యదర్శులు అశోక్‌కుమార్, విజయ్, శివ, శ్రీనివాస్, రవినాయక్, మహేష్, శంకర్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, రఘు, ఆనంద్, శైలజ, అనిత, అనూష, శోభ, మైవ ఖాద, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

పెద్దేముల్ మండలంలో

పెద్దేముల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త: నాలుగేళ్ళ సర్వీస్ పూర్తిచేసిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవడంలేదని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గోపాల్, మహేష్, యశ్వంత్, నరేష్ మండిపడ్డారు. పెద్దేముల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో చేపట్టిన నిరవధిక సమ్మె శనివారంతో 2వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . ప్రభుత్వం స్పందించి పంచాయతీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిచో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేపిఎస్‌లు రాజు, శ్రావన్, చంద్రశేఖర్, ఆనంద్, జమాల్, హేమలత, రమేష్, క్రిష్ణ, నర్సింహారెడ్డి, స్నేహలత, వాణి, అర్చన, అరుణ, ఇందజ్ర, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

ధారుర్ మండలంలో

ధారుర్ ఏప్రిల్29,ప్రభాతవార్త : తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించడంతో పాటు నాలుగేళ్ల ప్రొబేషనరీ పిరియడ్‌ను సర్వీస్‌గా పరిగణించాలని డిమాండ్ చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సర్పంచ్‌లు మద్దతు పలికారు. ధారుర్ మండలంలోని ధారుర్ ,అంతరం ,గురుదొడ్ల, రాంపూర్, గడ్డమీది గంగారం, అంపల్లి, గ్రామ సర్పంచ్‌లు సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ధారుర్ సర్పంచ్ మాట్లాడుతూ...గ్రామాలలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకం వారు గ్రామాలకు అవార్డు తీసుకురావడానికి వెనుక చాలా కష్టంగా ఉందని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వెంటనే రెగ్యులర్ చేయాలని ప్రభుత్వం కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

కోట్‌పల్లి మండలంలో

కోట్‌పల్లి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త : కోట్‌పల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాలల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు విధులు బహిష్కరించి తమకు న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించే వరకు పోరాటం ఆగదని పంచాయతీ కార్యదర్శులు తెల్చి చెప్పారు. శనివారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులు విధులు బహిష్కరించి సమ్మె చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. గ్రామాలల్లో అభివృద్దిలో ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తున్నామన్నారు. జేపిఎస్‌లను వెంటనే నాలుగు సంవత్సరాల సర్వీస్‌తో కలిసి రెగ్యులరైజ్ చేయాలని ఓపిఎస్‌లను జేపిఎస్‌లుగా గుర్తిస్తూ క్రమబద్ధీకరించాలని వారు డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో మరణిస్తే వారి కుటుంబాలకు ఆర్థికసాయం అందిస్తూ వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. ఔట్ సోర్సింగ్ కార్యదర్శుల రెగ్యులరైజ్ జీఓను వెంటనే విడుదల చేయాలన్నారు. ఔట్ సోర్సింగ్ కార్యదర్శులను జేపిఎస్‌లుగా ప్రమోట్‌గా చేస్తూ వారి కాలాన్ని ప్రొబేషన్ పీరియడ్‌గా గుర్తించాలన్నారు. అర్హులైన వారికి పదోన్నతులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో మూడేళ్లకు రెగ్యులర్ చేస్తామని హమి ఇచ్చి మరిచారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం తమకు న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించే వరకు సమ్మె ఆగదని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో సురేష్, రవి, భరత్, మస్సిద్దీన్, ప్రవళిక, నాగరాణి, వెంకటేష్, రాఘవేందర్, నర్సిములు, లవరెడ్డి, కార్తిక్, శ్రీకాంత్, శ్రీకాంత్‌రెడ్డి, పాల్గొన్నారు,

పార్టీలకు అతీతంగా వార్డుల అభివృద్ధి

-ఎమ్మెల్యే ఫైలట్ రోహిత్‌రెడ్డి

- రెండో రోజు కొనసాగిన గల్లీ గల్లీకి ఫైలట్

తాండూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త : గతంలో ఎన్నడు లేని విధంగా పార్టీలకు అతీతంగా అన్ని వార్డులలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే ఫైలట్ రోహిత్‌రెడ్డి అన్నారు. శనివారం రెండో రోజు తాండూరు పట్టణంలో ఎమ్మెల్యే ఫైలట్ రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన గల్లీ గల్లీకి ఫైలట్ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఒక్కో వార్డుకు రూ. 1 కోటి చొప్పున మంజూరు చేసిన నిధులతో వివిద అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఉదయం నుండి ప్రారంభించిన గల్లీ గల్లీకి ఫైలట్ కార్యక్రమం రాత్రి వరకు కొనసాగింది. రెండవ రోజు పట్టణంలోని 17 వార్డులలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పర్యటించారు. ఆయా వార్డులలో సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణాలు తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ..గతంలో ఎన్నడు లేని విధంగా తాండూరు పట్టణ అభివృద్ధికి అధిక నిధులు తీసుకురావడం జరిగిందని తెలిపారు. ప్రతి వార్డులో రూ.1కోటి నిధులతో సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం, అంగన్‌వాడి భవనాల నిర్మాణం తదితర అభివృద్ధి చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఎన్నికలకు ముందు తాండూరు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరుగుతుందని తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రతి వార్డులో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఎన్నికలకు ముందు మోసపూరిత వాగ్దానాలు చేసే నాయకులను నమ్మవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీపా, పట్టణ అధ్యక్షులు అప్పు(నయ్యూం), బిఆర్ఎస్ నాయకులు పట్లోళ్ల నర్సింలు, శ్రీనివాస్‌చారి, వెంకట్‌రెడ్డి, ఎం.శ్రీనివాస్, సంతోష్‌గౌడ్, హరిగౌడ్, ఆయా వార్డు కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గల్లీగల్లీకి ఫైలట్ కార్యక్రమంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

పౌరులు ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

కొడంగల్ మండలంలోని నాగారం గ్రామంలో సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై

బొంరాస్‌పేట్/కొడంగల్,ఏప్రిల్ 29ప్రభాతవార్త పౌరులందరు ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని ప్రజల రక్షణ కోసమే చట్టాలు ఉన్నాయని బొంరాస్‌పేట్ తహశీల్దార్ షర్మిల అన్నారు. శనివారం పౌర హక్కుల దినొత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని ఏర్పుమళ్ళ గ్రామంలో పౌర హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతు పౌరులు అందరు సమానమేనని తమ హక్కులను ఉపయోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై శంకర్, ఆర్ఐ రవిచారి, ఎంపిటీసీ వెంకటమ్మ, మాజీ సర్పంచ్ బందయ్యతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

కొడంగల్‌లో ... పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండల పరిధిలోని నాగారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై రవిగౌడ్, ఆర్ఐలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతు అంటరానితనం, ఎస్సీ, ఎస్టీ చట్టాలు, బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు, ఫోక్సో చట్టం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇందనూర్ నర్సిములు, గ్రామస్థులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మర్పల్లి మండలంలో...

మర్పల్లి ఏప్రిల్ 29 ప్రభాతవార్త: పౌరులు హక్కులతో పాటు తమ బాద్యతలను గుర్తించాలనీ మర్పల్లియస్.ఐ అరుణ్‌కుమార్ అన్నారు. మర్పల్లి మండలంలోని కోటమర్పల్లి గ్రామంలో సర్పంచ్ విజయలక్ష్మీరాచన్న ఆధ్వర్యంలో శనివారంపౌర హక్కులపై అవగహాన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరుపౌరహక్కులపై అవగహాన కల్గిఉండాలనీ ఆయన అన్నారు. బడీడు పిల్లను బడిలో చేరుస్తూ బాల్య విహాలను చేయరాదనీ అయన అన్నారు. చట్టవ్యతిరేఖ కార్యక్రమాలకు పాల్పడరాదనీ ఆయన అన్నారు. తహాశిల్దార్‌శ్రధర్ మాట్లాడుతూ రాజ్యంగం ప్రకారం అందరికి సమాన హక్కులుబాద్యలు కల్పించారనీ హక్కులకు బంగం జరుగకుండా నడుచుకోవాలనీ కులమతాలకు అతీతంగా అందరు కలిసి మెలసి ప్రశాంతంగా జీవించాలనీ ఆయనఅన్నారు. ఈకార్యక్రమంలో వార్డన్ తుల్జారాం, ఆర్.ఐ దశరథ్ రాచన్నకార్యదర్శి స్వప్న, వార్డుమెంబర్ జహిండ్‌రెడ్డి, మైబు, నర్సింహ్మారెడ్డి ,రైతుబందు అద్యక్షుడు రమేశ్, క్రిష్ణగౌడ్, లావణ్య, కిష్టమ్మ, ఆశావర్కర్లు గ్రామప్రజలు పాల్గొన్నారు.

పెద్దేముల్ మండలంలో...

పెద్దేముల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త: ప్రతి ఒక్కరికి హక్కులపై అవగాహన కలిగి ఉండాలని తాండూరు రూరల్ సిఐ రాంబాబు అన్నారు. శనివారం పెద్దేముల్ మండలం గోపాల్‌పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రాములు అధ్యక్షతన పౌరహక్కుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రాంబాబు, తహసిల్దార్ విద్యాసాగర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ సదుపాయాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరికి హక్కులపై అవగాహన కలిగియుండాలని అన్నారు. గ్రామాలలో రెండు గ్లాసుల పద్ధతి అవలంభిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. చిన్నారులను పనిలో పెట్టుకోవడం, వారితో వెట్టి చాకిరి చేయించడం చట్ట ప్రకారం నేరమని అన్నారు. బాల్య వివాహాలను చేసిన, అందుకు సహకరించిన చట్టారిత్యా నేరమని అన్నారు. గ్రామంలో అందరు సమానమేనని, పౌరులు తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సీ వెల్ఫేర్ అధికారి రాజేశ్వర్, ఎస్ఐ అన్వేష్‌రెడ్డి, ఆర్ఐ రాజు రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల కాపరుల సంక్షేమానికి కృషి

-సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పకీరప్ప

సంఘ రాష్ట్ర అధ్యక్షులు చేతుల మీదుగా నియామకం పత్రాన్ని అందుకుంటున్న రాష్ట్ర ఉపాధ్యక్షులు పకీరప్ప

కొడంగల్,ఏప్రిల్ 29ప్రభాతవార్త గొర్రెల కాపరుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు హస్నాబాద్ సర్పంచ్ బొంగు పకీరప్ప అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... తనను గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించిడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇందుకుగాను సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీహరియాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరామ్ తిరుపతియాదవ్‌లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. గొర్రెల కాపరులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అంతేగాక గొర్రెల కాపరుల సంఘాల బలోపేతంతో పాటు గొర్రెల పెంపకంలో భాగంగా పశుపోషణ, ఎగుమతులు, మార్కెటింగ్‌లను నూతన అవిష్కరణల కోసం అధునాతన పద్ధతుల్లో కృషి చేస్తానని, అలాగే సంఘ విస్తరణ, పటిష్టత కోసం రాష్ట్ర నాయకులు సమన్వయంతో ముందుకు వెళ్తానన్నారు. కాగా గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సర్పంచ్ పకీరప్ప నియామకం పట్ల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన గొర్రెల కాపరుల సంఘం నాయకులు, కురుమ, యాదవ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

అంత్యక్రియల్లో మాజి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

దోమ.ఏప్రిల్ 29 ప్రభాతవార్త : మండల పరిదిలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన అకింనర్సిములు అనారోగ్యంతోమృతి చెందాడు. విషయం తెలుసుకున్న పర్గి మాజి ఎమ్మెల్యే తమన్నగారి రాంమెహన్‌రెడ్డి శనివారం గ్రామానికి వెళ్ళి మృతుని కుటుంబ సభ్యులను పరమార్శించి కుటుంబసభ్యులకు మనోదైర్యాన్ని అందించారు. ప్రభుత్వం నుండి రావలసిన పథకాలు మృతుని కుటుంబసభ్యులకు వెంటనే అందింప జేస్తానని హామి ఇచ్చారు. మృతుని అంత్యక్రియల కోసం తక్షణ సహాయంగా 5000 వేలు కుటుంబ సభ్యులకు అందజేసి అంత్యక్రియల్లోపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు శ్రీనివాస్‌చారి, నీరటి రాములు, శేఖర్, గ్రామస్తులుపాల్గొన్నారు.

పొలాలకు వెళ్లేందుకు మట్టి రోడ్డు వేయండి

దోమ.ఏప్రిల్ 29 ప్రభాతవార్త : మండలంలోని అన్ని గ్రామాలలో వ్యవసాయ పొలాలకు వెళ్ళె పానాది నక్షబాటలకువెంటనే మట్టి రోడ్డు వేయాలని దోమ మండల మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాదిహామి పథకం దోమ మండల ఏపివో దస్తయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో గ్రామాలలో అన్ని గ్రామాలలో ఉపాదిహామి పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ పనులలో ముఖ్యంగాపానాది బాటలకు ప్రాదాన్యతను ఇచ్చి వెంటనే పనులు చేపట్టాలని గ్రామ కార్యదర్శులకు, ఉపాదిహామిహామిసిబ్బందికి సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశించినందున మండలములోని అన్ని గ్రామాల ఉపాదిహామి సిబ్బంది కూలీలకు తెలియజేయాలని తెలిపారు.

హెల్మెట్ వాడకంపై అవగాహన

-సేఫ్టీ ఫస్ట్ హెల్మెట్ మస్ట్

ధారుర్ ఏప్రిల్ 29,ప్రభాతవార్త : వాహనదారులు హెల్మెంట్ ధరించకపోవడంతో చాలా మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం వలన ఒక రక్షణ కవచంలా ఉపయోపడుతుందని హెడ్ కానిస్టేబుల్ రెడ్యా నాయక్ అన్నారు. ధారుర్ మండలంలో గడ్డమీద గంగరంలో ఆయన వాహనదారులకు హెల్మెట్ వాడకం వలన కలిగే ప్రయోజనాలను వాహనదారులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు.

తెగిన 11 కెవి వైరు..తప్పిన పెను ప్రమాదం

బుద్దారంలో ఇంటిపై తెగిపడిన విద్యుత్ వైరు

పెద్దేముల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త: 11 కేవి విద్యుత్ వైరు తెగి ఇంటిపై పడి ప్రమాదం తప్పిన సంఘటన పెద్దేముల్ మండలంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. పెద్దేముల్ సబ్‌స్టేషన్ నుంచి కందనెల్లి ఫీడర్ వెళుతున్న 11 కేవి విద్యుత్ వైరు పెద్దేముల్ మండలం బుద్దారం గ్రామంలో నుంచి విద్యుత్ సరఫరా అవుతుంది. శనివారం రెండు వైర్లు ఒకదానికొకటి తాకడంతో మంటలు మండి ఓ వైరు తొర్మామిడి స్వామిదాసు ఇంటిపై తెగిపడింది. దీంతో అప్రమత్తమైన గ్రామ ప్రజలు వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేసి తెగిన వైరు స్థానంలో మరో వైరు వేసి విద్యుత్ సరఫరాను మళ్ళి ప్రారంభం చేసారు. గ్రామం నడిమద్యలో నుంచి సరఫరా అవుతున్న 11 కేవి విద్యుత్ వైర్లను తొలగించి గ్రామం పక్క నుంచి సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఇట్టి విషయాన్ని గతంలో కూడా పిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోలేదని మాజీ సర్పంచ్ వెంకటయ్య తెలిపారు.

పేదలకు వరం 'కల్యాణక్ష్మీ' : ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

లబ్దిదారులకు కల్యాణక్ష్మీ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

దౌల్తాబాద్,ఏప్రిల్ 29,ప్రభాతవార్త: పేద, సామాన్య ప్రజలకు కల్యాణక్ష్మీ వరం లాంటిదని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారంరోజు మండలంలోని పలుగ్రామాలకు చెందిన లబ్దిదారులకు 68 కల్యాణలక్ష్మి చెక